పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. - ఎడిటర్

✦ సెలవు ✦

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళ వారం (14-1-2025) మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం (15-1-2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

-దీవకొండ దామోదర్‌రావు
సీఎండీ, నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

మకర సంక్రాంతి

NAMASTE TELANGANA

మంగళవారం
TUESDAY
14.1.2025

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 12
Pages: 12

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 200 || వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-01. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి తెల్లవారుజామున 3-22 వరకు. నక్షత్రం: పునర్వసు ఉదయం 10-16 వరకు. తదుపరి పుష్యమి. వర్జ్యం: సాయంత్రం 6-20 నుంచి రాత్రి 7-57 వరకు. రాహుకాలం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-48 వరకు. పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-08 నుంచి రాత్రి 11-59 వరకు. అమృతకాలం: ఉదయం 7-54 నుంచి ఉదయం 9-29 వరకు. పునర్ అమృత కాలం: తెల్లవారుజామున 4-00 నుంచి తెల్లవారుజామున 5-37 వరకు. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం.

PUBLISHED FROM KARIMNAGAR
• HYDERABAD • WARANGAL • KHAMMAM
• NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

తెలంగాణ సాగుకు సంక్రాంతి శోభ

వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్‌దే

›2 రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు

కౌశిక్‌రెడ్డి అరెస్టు

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను నిలదీసినందుకు కక్ష

జూబ్లీహిల్స్‌లోని ఓ న్యూస్ చానల్ ఆఫీసు వద్ద సోమవారం రాత్రి హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న కరీంనగర్ పోలీసులు

కోర్టు సెలవులప్పుడు కుట్రపూరితంగా నిర్బంధం

ప్రశ్నించే గొంతుకపై మరోసారి ఉక్కుపాదం

మొన్న కేసులు పెట్టనన్న జగిత్యాల ఎమ్మెల్యే స్పీకర్‌ను కలిసిన తర్వాత మారిన పరిణామాలు

కరీంనగర్ వన్‌టౌన్‌లో పలువురి ఫిర్యాదులు

హైదరాబాద్‌లోని టీవీ స్టూడియో ఎదుట అరెస్టు

కరీంనగర్‌కు తరలింపు.. నేడు రిమాండ్‌కు?

హైదరాబాద్/కరీంనగర్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): ప్రశ్నించే గొంతులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ప్రజల పక్షాన నిలబడుతున్న బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వం.. తాజాగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసింది. నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కౌశిక్‌రెడ్డి గొంతు నొక్కాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ వేదికగా జరిగిన సంఘటనను ముందుపెట్టి అరెస్టు చేయించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఒక న్యూస్ చానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా.. అప్పటికే పథకం ప్రకారం ఆ చానల్ గేట్ ముందు మోహరించిన కరీంనగర్ ›2వ పేజీలో

మీ ఆఫీసులకొచ్చి కొడ్తం

- బీఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వం
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరిక ›2

పూటకో కేసు.. రోజుకో అరెస్టు

ఇదే కాంగ్రెస్ పాలనా విధానం ›2

పార్టీ ఫిరాయించిన వారిని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటు

అరెస్టులతో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు

కౌశిక్‌ను విడుదల చేయాలి: కేటీఆర్

ఒత్తిడికి తలొగ్గి ఎమ్మెల్యేను అరెస్టు చేయడం సరికాదు.. డీజీపీతో హరీశ్

రెచ్చగొట్టింది సంజయే

బీఆర్ఎస్సోళ్ల బట్టలు విప్పిస్తానన్నడు

ఎమ్మెల్యేను గుంజుకపోయే అధికారం పోలీసులకు ఎక్కడిది?: గంగుల ఫైర్ ›2

ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే కేసులా? ›2

సంజయ్ రిజైన్ చేయాలి: రసమయి

పుష్య మాసం పౌర్ణమి వేళ, 144 ఏండ్ల తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం 'మహా కుంభమేళా' భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. పుణ్యస్నానాలు ఆచరించిన లక్షల మంది భక్తులు అంతరంగంలో ఆత్మానుభూతిని పొంది పరవశించిపోయారు. భారతీయ సంస్కృతి, వారసత్వాలకు ఈ ఆధ్యాత్మిక వేడుక నిదర్శనంగా నిలిచిందని విదేశీ యాత్రికులు సైతం ప్రశంసించారు.

10% మందికే ఆత్మీయ భరోసా

వ్యవసాయ కూలీలకు రేవంత్ టోకరా.. ఏడాదికి 12 వేలనిచెప్పి ఇప్పుడు కోతలు: హరీశ్

- సెంటు భూమి ఉన్నా, 20 రోజులు ఉపాధి పనులకు పోకున్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వరట
- రాష్ట్రంలో 1.02 కోట్ల మంది వ్యవసాయ కూలీలు
- ఆత్మీయ భరోసాపై గ్రామసభలు పెడితే తిరగబడ్డరు
- భట్టీ.. ప్రాజెక్టులు, సాగునీటిపై చర్చకు సిద్ధమా?
- మధిర, ఖమ్మం, సెక్రటేరియట్ ఎక్కడికైనా సరే
- లెక్కలతో వస్తా.. చర్చకు రాకుంటే క్షమాపణ చెప్పు
- బీఆర్ఎస్ నీళ్లివ్వలేదని భట్టి తప్పుడు మాటలు
- రేవంత్ ఇచ్చిన రుణమాఫీ చెక్కుకు పతార లేదు
- 2750 కోట్లు ఖాతాల్లో జమకాలేదు: హరీశ్‌రావు

ఐదు గుంటల భూమి ఉన్న వ్యవసాయ కూలీకి రూ.1500 రైతు భరోసా వస్తే.. ఆత్మీయ భరోసా కింద రూ.10,500 నష్టపోవాల్సి వస్తది. పది గుంటల భూముల ఉన్నోళ్లకు రూ.3 వేలు రైతు భరోసా వస్తే.. ఆత్మీయ భరోసా కింద రూ.9 వేలు నష్టపోతరు. అరెకరం భూమి ఉన్నోళ్లు రూ.6 వేలు, 30 గుంటల భూమి ఉంటే రూ.3వేలు నష్టపోవాల్సి వస్తది. -హరీశ్‌రావు

సంగారెడ్డి జనవరి 13(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని దళిత, గిరిజన, బీసీ వ్యవసాయ కూలీలకు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క శఠగోపం పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందరికీ వర్తింపజేస్తామని చెప్పి ఇప్పుడు కేవలం 10 శాతం మందికే ఇచ్చేందుకు కుట్రపన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ ›7వ పేజీలో

కులగణనలో నమోదైతేనే రేషన్‌కార్డులు

దరఖాస్తుల స్వీకరణకు సర్కారు చెల్లుచీటి

ఎస్‌కేఎస్ నంబర్ ఆధారంగానే కొత్తవి జారీ

గ్రామసభ ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక

26వ తేదీ నుంచి కార్డుల మంజూరు ›7

కుటుంబ ఆదాయం పల్లెల్లో 1.5 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలుగా నిబంధన

యూబీ బ్రాండ్ బీర్లు బంద్!

విక్రయాలు అర్ధంతరంగా నిలిపివేసిన ప్రభుత్వం ›3

పండుగ వేళ కొత్త ఉత్పత్తులు ప్రమోట్ చేయడమే లక్ష్యం

రోడ్డు ప్రమాద బాధితులను రక్షిస్తే రూ.25 వేలు ›8

ప్రోత్సాహకాన్ని పెంచిన కేంద్రం

ధాన్యం డబ్బులు ఇవ్వలేదని పీఏసీఎస్‌కు తాళం

నెల రోజులైనా నగదు జమ కాకపోవడంతో రైతుల ఆగ్రహం ›7

సూర్యాపేట జిల్లా తమ్మెరలో ఘటన